ఈ వారపు పెద్ద గాథ

# విడవనంటాడు పూర్తిగా పోతేగాని

శ్రీ శే. పూడిపెద్ది వెంకటరమణయ్య

★

గుమ్మంలో బండీ ఆగింది. వరాలుసెట్టికి గుండె రెప్పపాటుకాలం ఆగింది. "ఆ! వచ్చిపడుతున్నాడు-ఏం దారి? నేతికుండకు సాము!"

చెంగున బండీలోనుండి దూకేడు ఈవలకు నేల కాళ్ళ స్లిప్పర్సు ముందుగా పడేసి-ఒంటిపొర పంచ గూడారు గళ్ళాలాల్చీ, చేత తాంబేరు కట్ల మిలిటరీకేను-గిరజా క్రాపింగు కళ్ళకు సురమా-నల్లని శరీరచ్ఛాయ నవ్వుమొగం కామరాజు ఆజాను బాహువు పైలాపచ్చీసు యౌవనం-వాని చూపులైతేనేం నడకయితేనేం, ఆ కదలికయితేనేం నిర్లక్ష్యం సూచిస్తున్నాయి.

వరాలుసెట్టిముఖం నవ్వుతూంది-గుండె ముడుచుకుపోతూంది - నోరు పలుకరిస్తూంది - చూపులు పొమ్మంటున్నాయి-మాటలలో ఆదరణ మనస్సులో విముఖతా, ఏం చేస్తాడు తప్పనిసరి.

"రావోయ్ భావా!" అన్నాడు.

కామరాజు 'కేన్' ఊచుకుంటూ గడపెక్కేడు.

వరాలు: చాలరోజులకు వచ్చేవోయ్ బావా? ఔను మా యిళ్ళకు ఎందుకు వస్తావూ! నీకేం నవ్వు కుబేరుడివి. దారితప్పి వచ్చినట్టున్నావు-ఏ వూరికో వెళుతూ మార్గమధ్యాన దిగినట్టున్నావు-ఎలాగయినా బంధుదర్శనం-రా! ఏదీ? నీ సామానేది?

కామ: నాకు సామానెందుకూ బావా? ఎప్పుడూ నటుపేటే

వరాలు: ఓయ్ బండివాడా! చెరువుగట్టున బండి విప్పుకో మధ్యాహ్నం బయల్దేరుతాడు మా షావుకారు.

కామ: లేదు, లేదు! వానిని పొమ్మను-వానికి మూడుపావులాలు అద్దెయిచ్చి బావా!

వరా: (త్రుళ్ళిపడి) మూడుపావులాలే! అమ్మయ్యో-నా దగ్గర కాసు లేదే! సరేలే-అప్పు తెస్తాను-ఏం జీవనం బావా? ఇప్పుడెక్కడా డబ్బులేదు-గింజాగిట్టా అమ్ముడుపోకుండా ఉంది. వ్యాపారాలు చెడిపోయినాయి-అమ్ముకోబోతే అడివీ-కొనబోతే కొరివీని-లాభాలు గూబల్లోకి వస్తున్నాయి-తెలిసిందా బావా?

కామ: నా కెందుకు బావా? ఆ గోస-మా అక్క ఎక్కడ?

వరా: (జంకుతూ) లోపలుంది, వెళ్ళు లోపలకు. నీ కడ్డేమిటి? దేవుడు పెట్టెదగ్గర చెప్పులు విడిచేవాడివి-ఓయి బావా! వెళ్ళు! వెళ్ళు!

బండీవానికి అద్దెయిచ్చి వాని నంపకం పెట్టి లోపలకు వెళ్ళేడు వరాలుసెట్టి.

"ఓ. పూట తిండికేం చెడిపోతామా ఏమిటంత మాత్రాన-కాని వీడు కాటుగాడు - పెట్టినిండా కాసు ఉంది-పగలట్టే భయంలేదు గాని దీపాలు పెట్టేక వీడేమేనా దౌర్జన్యం చేస్తే ఏం చెయ్యడం-వచ్చినదగ్గరనుండి వీడు కాష్కదిపైపే చూస్తున్నాడు-తెయెత్తుమనిషి-నన్ను దమాయించి తాళంలాక్కుంటే ఏం చేసేది. ఎవరప్పడిగినా నా దగ్గర డబ్బులేదనే చెబుతున్నాను-ఆ తర్వాత డబ్బుపోయిందన్నా ఎవడూ నమ్మడు-సాయంత్రంలోగా అంపకం పెట్టేస్తానులే అనుకొని.

"ఓ సేవ్-మీ తమ్ముడుకు ఈ రేటి నీళ్ళుపోసి పిండివంటలతో విందు చెయ్యి-తిరుగా మధ్యాహ్నం వెళిపోతాడు."

అలాగే పార్వతి తమ్ముడికి తలంటి నీళ్ళుపోసి పిండివంటలతో భోజనం పెట్టింది - కామరాజు కడుపునిండా తిన్నాడు - బావతో బాతాఖానీ చేస్తూ తాంబూలం వేసుకున్నాడు. "చాపమీద పడుకొని నిద్రపోయాడు-గాఢంగా గురకపెడుతున్నాడు.

వరాలుసెట్టి వాని దగ్గిర చూశేడు-''వీనిని ఇలా వదిలేస్తే దీపాలవేళదాకా పడుకుంటాడు. ఎలాగయినా వీని సంపకం పెట్టేసే ఉపాయం చూడాలి.''

నాలుగ్గంటలవేళ - కామరాజు పడుకునే ఉన్నాడు-వరాలుసెట్టి వానిని నిద్రలేపేడు- "బావా! ప్రొద్దుపోతూంది లే! ఇదిగో, పెరట్లోకి వెళ్ళి ముఖం కడుక్కోనిరా!" అన్నాడు.

కామరాజు ముఖం తుడుచుకుంటూ సావిట్లోకి వచ్చి చాపపయిన కూర్చున్నాడు.

"బావా! దీనితో సంతోషించు. వరాలుసెట్టి మునుపటి వరాలుసెట్టి కాడు-కూలుచాపిచ్చేనని నొచ్చుకోకు - పట్టుచాపే ఇవ్వాలనుకున్నాను - వ్యవహారం సాగలేదు బావా? పిడికిలి మూస్తే అన్నీ ఉన్నాయందులో. పిడికిలి విప్పాతే ఏమీ లేదు-వట్టి డాబుమీద కాలక్షేపం-ఏదో మర్యాదాకోసం గాని, నీకేలాటి చాపు లక్ష్యమా! లే-ఉత్తరించి కట్టుకో."

కామరాజు పంచలచాపు తరించి కట్టుకున్నాడు-అక్కకీ బావకీ దండం పెట్టి కూర్చుంటున్నాడు-"కూర్చోకు మరి, ప్రొద్దుపోతూంది లే! ఇదిగో తాంబూలం-మామయ్యనీ అత్తయ్యనీ అడిగినానని చెప్పు-ఉత్తరం వ్రాయి-మీ అక్క బెంగపెట్టుకుంటుంది సుమా! వీధిగుమ్మందాకా వెళుతూ "ఒసేవ్ మీ తమ్ముడు వెళిపోతున్నాడు" అని వానివంతు తానే కేకపెట్టి బావమరది సంపకం పెడుతున్నాడు వరాలుసెట్టి.

కామరాజు మాటాడలేదు-ముఖం ఉత్సాహం గానే కనబడుతూంది. చిత్తం ఊచుకుంటూ సిగరెట్టు పీల్చి పొగ విడుస్తూ నడుస్తున్నాడు-ఊరిబయలుదాకా వరాలుసెట్టి వానిని దిగబెట్టి మంచి మాటలాడి "బావా! నే నుంటాను మరి" అని ఇంటికి మరలేడు.

''వదిలిపోయాడు-ఇంత సులభంగా వెళతా

కుష్టు ★ బొల్లి

అన్నిరకముల కుష్టులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి.

మా ఔషధ రాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, ఆరోగ్యశాస్త్రములు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, తూ. (గోదావరిజిల్లా)

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ గాంధీనగరం ★ వాల్తేరు R S ★ కటక్ బక్సిబజార్ ★ సికిందరాబాదు 8560 కింగ్సువే

నెల్లూరు కాపువీధి ★ ఫజిల్ నగర్ గోరక్ పూర్

దమకోలేదు. ఆఁ! గదివేపు వెళ్ళలేదు-నా మొలలో తాళాలున్నాయి-అయితే నేను పంచలచాపు తేవడానికి వీధిలోకి వెళ్ళినప్పుడు గానీ గదితలుపు తీసేడు కాడు గదా! ఏమో! వాని మొల బరువుగా ఉన్నట్టు అనుమానం వేసింది నాకు - కాడు గజదొంగ-వాని చెయ్యి పడితే 'చబ్బు'లాకుకూడా విడిపోతుంది-ఏమేనా 'క్యాష్' దొంగిలించి ఏమీ ఎరుగనట్టు పడుకున్నాడేమో-భయమేమిటి ఇక సావకాశంగా చూచుకోవచ్చునంటూ "చిన్నమ్మ గది" తాళంతీసేడు

వాళ్ళ పరిభాషలో "చిన్నమ్మగది" అంటే ధనాగారం అన్నమాట.

గదిలో అప్పుడే చీకటిపడ్డాది-మెల్లగా గదిలోకి వెళ్ళి అనవాలుగా ఉంచుకున్న కొయ్య నెమ్మి నుట్టప్రమిదా వెలుగుకి తెచ్చి వత్తి ఎగబెట్టి దీపం వెలిగించేడు-గదిలో ఇనుపపెట్టెదగ్గర ఆ దీపం ఉంచి-తలుపు తెరచి చూసుకున్నాడు-వెండి బంగారు వస్తువులన్నీ ఉన్నాయి.

క్యాష్‌ట్రాయరు తాళంతీసి అర ముందుకు లాగేడు-అది రాలేదు-గాభరాపడ్డాడు-దొరకని దొంగ ఎప్పుడయినా కొంపే ఎత్తుకుపోతాడు-గజదొంగ చిన్నప్పటినుంచీ వాని నెరుగును వరాలు సెట్టి. మాయతాళంతో ఈ అఘాయిత్యం తీసేడేమో. ఇలాటి ఆలోచనలు వానిలో ప్రొకుతున్నాయి-దడదడున అర ముందుకు దూపుడుగా వచ్చింది. అందులో సంచులు తాను పెట్టినట్టు లేవు-కదిలేయి-వానికి అనుమానం హెచ్చింది-దిగుపను గోనె పరచి చప్పుడు కాకుండా రెండుసంచులూ వెలిపేకా గోనెలోకి-రెండేసి రూపాయిల చొప్పున పది దాకా లెక్కించి దొంతులు పెడుతున్నాడు-మూడు నాలుగు దొంతులు పెట్టేడు. మిగిలినరూపాయిలు కుప్పగా వాని యెదుట నున్నాయి-వాని కన్నులలో ఆనందం మెరుస్తూంది-రూపాయిలు కొట్టి చూస్తున్నాడు.

వెనుక చిన్న అడుగుల చడి అయింది. ఆ చడి వెనుకనో ఎదుటనో గుర్తించలేకపోయాడు-వెనుకకు చూస్తే ముందునుండి గాని, ముందుకు చూస్తే వెనుకనుండి గాని ఎవరైనా రూపాయిలు అపహరిస్తారేమోనని లెక్కించిన దొంతులుకూడా చప్పున కుప్పలో కలిపేసి ఆ కుప్పవైపే చూస్తూ-"ఏమేవ్! భోజనానికి వస్తాలే! ఇప్పుడే కాదూ ప్రొద్దుపోయింది!" వెళ్ళు వెళ్ళు-అన్నాడు భార్య వస్తూందనుకొని, ఎవ్వరూ జవాబు చెప్పలేదు.

# ఆనందవాణి పోస్టుబాక్సు నెంబరు 1583

చందాదారులు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికివ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను లేనిచో మాకు ఆ జాబులు చేరడంలో ఆలస్యం జరగవచ్చు.

—మేనేజరు

వెనుకకు చూడడు వరాలుసెట్టి ఎవరో నిలచినట్టు అవ్యక్తంగా వానికి తోస్తూంది-వాని కొడలు జల్లుమంది. మరింత తీక్ష్ణంగా రూపాయిల కుప్పవైపు చూస్తున్నాడు-"ఉష్" వెనుకనుండే ఆ గాలి వచ్చింది-సెట్టి హృదయం సుడిగాలిలో పడ్డది-నిలువునా వాని ప్రాణాలు ఎగిరిపోయినట్టు నుకున్నాడు-చీకటి అలమేసింది గదిఅంతా-ఏదో అగాధంలో పడిపోతూన్నట్టనుకున్నాడు.

దీపమెవరో వెనుకనుండి ఆర్పేశారు-దొంగ! దొంగ! కేకలువెయ్యడానికి సెట్టికి నోరాడింది కాదు. గొంతుక పిసికినొక్కిపోయినట్టయింది. రూపాయిలమీద బోరల పడుకున్నాడు-తల యెత్తి చీకటిలో చూచేడు-ఎదురుగా ఎవరో ఎత్తుగా నిలబడ్డాడు-ఊపిరితీస్తూన్న చడి అవుతూంది-వరాలసెట్టి ప్రాణాలు తిరుగా పోతూన్నట్టయింది.

ఏమయితే అదే కాని-ప్రాణం ఉండగా ఒక రూపాయికూడా పోనివ్వను - అని సాహసం, ధైర్యం గుదికట్టుకున్నాడా వడకుతూన్న హృదయంలోనూ శరీరంలోనూకూడా-కొనకు వణకుతూన్న కంఠంతో అలాగు బోరగిలా పడుకున్నే తలయెత్తి "ఎవరది?" అన్నాడు-తన కంఠ

స్వరం తనకే వింతగా తోచింది - ఎదుట వ్యక్తి చిన్నగా నవ్వినట్టయింది.

"అయ్యో! వీడు కడు సాహసం గల దొంగ లాగున్నాడు-ఎవరది అంటే పింకెనవ్వు నవ్వుతున్నాడు-భయంలేదు వీనికి - కేక పెట్టి మాత్రం ఏం లాభం" అనుకొని "ఎవరది" అని మళ్ళా గద్దించి అడిగేడు ఈ మాటు కాస్త కంఠం తనది లాగే వినిపించింది వానికి.

'చుట్టం' అన్నాడా వ్యక్తి.

ఆ కంఠస్వరం ఎక్కడో పూర్వం విన్నట్టు తోచింది వరాలు సెట్టికి కొంచెం ధైర్యం తెచ్చుకొని అలాగు బోరగిల పడుక్కునే-"దయచెయ్యండి సావిట్లోకి వస్తున్నా"న్నాడు.

"నేను, బావా!" అన్నాడు కామరాజు.

ఒడలు ఝల్లుమంది వరాలు సెట్టికి. మాటాడలేకపోయాడు, కేక లేయడానికి వీలులేదు-ఏందారి? అంతదూరం అంపకం పెట్టిన బావమరిది తిరుగా వచ్చేడు, చిన్నమ్మగదిలో ప్రవేశించేడు - ఏమిటి చెయ్యడానికి పాలుపోయింది కాదు వానికి - చీకట్లో వీడు వాతడి వేస్తాడేమో - మెల్లగా చేతులు ముందుకు చాచేడు అజా కట్టి బావమరిది కాళ్ళందుకున్నాడు - "బావా! నువ్వేనా? నిజంగా నువ్వేనా" అన్నాడు కాని వానికి ప్రాణం కడబట్టిపోతూంది. గద్గదిక వచ్చి కన్నీరు క్రమ్మింది. "నా బావ నాబావ ఎలా వచ్చేవు-నీవు వెళ్ళిన దగ్గరనుండీ జాలిచేత కన్నీరు కట్టలేదు నాకు- కాళ్ళనిండా ధూళి ఉంది కబోలు చాలాదూరం నడచినట్టుంది! జొన్నేవ్! దీపం తేవే - మీ తమ్ముడు తిరిగివచ్చేశాడు-వేగం రా బావా! కాళ్ళు కడుక్కుంటావా? కాళ్ళు మాత్రం నీవే అనుకున్నాను సుమా, నీవి మంచిబలిష్టములయిన పిక్కలోయ్ బావా? ఉండు నిలబడు త్రోవలో మేకులపెట్టె ఒలికిపోయినట్టుంది ఏమేవ్ దీపం! దీపం! చీకట్లో ఎంతకని నిలబడతాడే, తేలేవో, జైరేమో? బావా నీ పాదాలూ పిక్కలుకూడా అం! ఎంత దిట్టంగా ఉన్నాయో! అంతా కండరమే, ఏమేవ్ దీపమే! వేగం తీసుకురా-బావా నడచి ఉంటావు. కాళ్ళు పట్టించుకో మంగలి చేత, "ఏం? సుఖంగా ఉందా, ఇలా పడితే-ముసలి ముండావాణ్ణి నేనిలాగ పడితేనే నీకు సుఖంగా ఉందిగదా మంగలాడు పడితే ఎంత సుఖంగా ఉంటుందో, వాడి పట్టు బాగుంటుంది సుమా ఇంతకంటె

కామరాజులాగు నిలబడ్డాడు. పార్వతి దీపం తెచ్చింది, తల కొంచెమెత్తి వాని ముఖం చూచేడు వరాలు సెట్టి. కామరాజు నవ్వేడు, వరాలు సెట్టి కుప్పమీదినుండి లేవడు. ఓరఓరగా ఇనుపపెట్టె వేపు చూస్తున్నాడు.

కామ. బావా! లే! ఏమిటలా పడుక్కుని ఉండిపోయావు.

వరా: నడుంపట్టేసింది బావా? ఇలాగు వంగి ఉంటే కాస్త సుఖంగా ఉంటుంది. సర్దుకొని లేస్తానులే-నువ్వు సావిట్లోకి పద

కామ ఎంతమాటన్నావు బావా? చిన్నవాడనయినా నా కాళ్ళెంతసేపు పట్టేవు గదా నీ నడుం నేను పట్టవద్దూ?" అంటూ వెనుకనుండి వానిమీదకు వంగి వాని నడుం నిమరడం మొదలెట్టేడు.

వద్దువద్దంటాడు వరాలు సెట్టి. ఫరవాలేదంటాడు కామరాజు.

ఇలాగు కొంతసేపు వాళ్ళు పెనగులాడేరు, చేతులు వరాలుసెట్టి పొట్టక్రిందికి జరిపి మరీ నడుంపడుతున్నాడు కామరాజు, వద్దన్నా వదలలేదు.

రెట్టి[illegible]తో వద్దంటాడు, కామరాజూ పట్టు విడువడు

కడుపుక్రింద రూపాయిలు కదలిపోతున్నా వరాలుసెట్టి వడకిపోతున్నాడు. చాలు బావా! నడుంనొప్పి పోయింది లేస్తాను, పట్టు వదలన్నాడు.

కామ: ఆమాట మేమిటి బావా ఇంతలో అలసిపోతానా యేమిటి? అంటూ పొట్టక్రిందికి చేతులు జరుపుతున్నాడు

పూర్తిగా పోతేనగాని విడవనంటాడు కామరాజు. నడుంనొప్పో! రూపాయిలో!

ANANDAVANI is printed by V. AZIZUILA at Deccan Times Press Madras
and published by V. KALIDAS, at 15 Thambu Chetty Street, Madras
Editor: V. KALIDAS, Associate Editors Andra Seshagiri Rao B A Mudda Viswanadham